

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 105 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 13, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్





# ఉన్నత ఉద్యోగాల్లో..
# ఊహించింది జరిగిందా !



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



సభ్యుల కూర్పుకు నోటిఫికేషన్ విడుదల చేశారు సకాలంలో ఎందుకు నింపలేకపోయారు

ప్రధాన సమస్యలు సారూప్యతకు రాకముందే ఫలితాలు ఎలా విడుదల చేశారు

సీనియర్ ఐఏఎస్ అధికారికి "కోరం"లోపం తెలియదా !

సారు చుట్టూ చక్రం తిప్పిన నాయకుడేవరు

నిరుద్యోగులకు.... తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పండి

ఆ రెండు సామాజిక వర్గాలకు చక్కని మార్కులెలా సాధ్యమయ్యాయి

వాల్యుయేషన్ ఎక్స్పర్ట్స్ అనుభవం.... అర్హతలు చెప్పగలరా!

కాలక్రమేనా వెలుగులోనికి రానున్న గ్రూప్ 1 అసలు నిజాలు

డాక్టర్ బరిగెల శివ

నిరుద్యోగుల అనుమానాలకు తావు లేనప్పుడు ఆదారాలను ఎందుకు దాస్తున్నారు సారూ..... సమాధానం ఇవ్వండి

**గ్రూప్ 1ఫలితాల్లో నిజాయితీని నివృత్తి పరచండి**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో ఎలాంటి చిన్న లోపం జరగడానికి ఆస్కారమే లేదని టీజీపీఎస్సీ చైర్మన్ సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్ర వెంకటేశం బహిరంగ పత్రిక ప్రకటన విడుదల చేయాలని డాక్టర్ బరిగెల డిమాండ్ చేశారు.గ్రూప్ 2 ఫలితాలు వెలువడగా ఫలితాలతో పాటు ఓఎంఆర్ షీట్ ఆధారాలను వెబ్సైట్లో పొందుపరిచి నిజాయితీని ప్రదర్శించినప్పుడు గ్రూప్ 1 ఫలితాలు విడుదల అవ్వగా ఫలితాలకు అనుగుణంగా ఆధారాలను వెబ్సైట్లో ఎందుకు పొందపరచలేకపోతున్నారని ప్రశ్నించారు.నిరుద్యోగుల అనుమానాలకు తావేలేనప్పుడు ఆధారాలు దాయడంలో మతలాబేంటంటూ ప్రశ్నించారు.గ్రూప్ 1 మెయిన్ రాత పరీక్ష సమయంలో పోలీస్ ఉన్నతాధికారులు ఆయా రాత పరీక్ష సెంటర్ల చుట్టూ కట్టుదిట్టమైన భద్రత వలయాలను ఏర్పరిచి కొన్ని ప్రాంతాలలో నైతే 144 సెక్షన్ అమల్లోనికి తీసుకొచ్చి పరీక్ష నిర్వహించబడుతున్న సెంటర్లలో చిన్న లోపం జరగకుండా కట్టుదిట్టమైన భద్రతను కల్పించి రాత పరీక్షను విజయవంతంగా పూర్తి చేయబడుటకు శక్తియుక్తులను ప్రదర్శించి పరీక్ష నిర్వహణను విజయవంతంగా పూర్తి చేయించారన్నారు.తదుపరి జరిగిన క్రమ పద్ధతిలో పలు రకాల అవకతవకలు జరిగినట్లుగా రాష్ట్రవ్యాప్తంగా గ్రూప్ 1 మెయిన్ రాత పరీక్షకు అర్హులైన అభ్యర్థులు రాష్ట్రవ్యాప్తంగా పలు అనుమానాలను వ్యక్తపరుస్తున్నారన్నారు. ప్రధానంగా గ్రూప్ 1 పరీక్ష ఫలితాలకు అభ్యర్థులు పొందిన మార్కులకు అనుగుణంగా రాత పరీక్షలో కొనసాగించిన ఎన్ఆర్... డిఫామ్.... లతో పాటు రాత పరీక్ష సమయంలో డిఫామ్ లో పొందుపరిచిన ఓఎంఆర్ షీట్ నెంబర్ తో పాటు ఫలితాల తదుపరి మార్కులు పొందుకున్న అభ్యర్థి ఓఎంఆర్ షీట్ నెంబర్ను జతచేస్తూ రాష్ట్రవ్యాప్తంగా

- మిగతా 3లో..

## 27 వరకు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు

19న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

బిఎసి సమావేశంలో నిర్ణయం



హైదరాబాద్,మార్చి12(జై భీమ్ న్యూస్):

ఈ నెల 19న తెలంగాణ బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. ఈమేరకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన బీఏసీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. 13న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ ఉండనుంది. 14న హోలీ సందర్భంగా అసెంబ్లీకి సెలవు ప్రకటించారు. 17, 18 తేదీల్లో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఈ నెల 27 వరకు బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. 21 నుంచి 26 వరకు పద్దులపై చర్చ ఉండనుంది.



## పోసాని లంచ్‌మోషన్ పిటిషన్ కొట్టివేత

అమరావతి,మార్చి12(జై భీమ్ న్యూస్):

వైకాపా నేత, సినీనటుడు పోసాని కృష్ణమురళి దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్ను ఏపీ హైకోర్టు కొట్టివేసింది. సీఐడీ దాఖలు చేసిన పీటీ వారెంట్ను కొట్టివేయాలని పోసాని దాఖలు చేసిన పిటిషన్పై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. పోసానిని ఇప్పటికే పీటీ వారెంట్పై కర్నూలులో అదుపులోకి తీసుకున్నట్లు పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టుకు తెలిపారు. మంగళగిరి మేజిస్ట్రేట్ ఎదుట పోసానిని ప్రవేశపెట్టేందుకు కర్నూలు నుంచి తీసుకొస్తున్నారని పీపీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. వాదనలు విన్న ధర్మాసనం.. పోసాని లంచ్ మోషన్ పిటిషన్ను కొట్టివేసింది.



## అసెంబ్లీ సమావేశాలకు విధిగా హాజరు కావాలి

ప్రతి విషయంలోనూ అవగాహనతో ఉండాలి

విపక్షాల విమర్శలను ధీటుగా ఎదుర్కోవాలి

సిఎల్‌పి భేటీ సిఎం రేవంత్ స్పష్టమైన ఆదేశాలు

5

## మహిళాసాధికారిత టిడిపి పెటెంట్

ఎన్టీఆర్ నుంచే మహిళా సంక్షేమానికి పెద్దపీట

విద్యాఉద్యోగాల్లో 33శాతం రిర్వషన్లు మా ఘనతే


తల్లికి, చెల్లికి ఆస్తులను పంచి

ఇవ్వని వ్యక్తి పాలన చేశాడు

డీలిమిటేషన్‌తో 75మంది మహిళలకు అసెంబ్లీలో చోటు

మహిళా సాధికారతపై అసెంబ్లీలో సిఎంచంద్రబాబు

వివరాలు 5లో



## అభివృద్ధి, ప్రగతివైపు తెలంగాణ అడుగులు

రైతుల అభివృద్ధికి అనేక రకాల చర్యలు

రుణమాఫీ, రైతుభరోసా వంటి పథకాల అమలు

రికార్డుస్థాయిలో 260 లక్షల మెట్రిక్ టన్నుల వరి ఉత్పత్తి

తెలంగాణ అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఉంది

గేమ్‌ఛేంజర్‌గా మహాలక్ష్మి పథకం నిలిచింది

యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు

తెలంగాణ అసెంబ్లీలో గవర్నర్ జిష్టుదేవ్ వర్మ ప్రసంగం

సభకు హాజరైన విపక్షనేత కెసిఆర్

4

